

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి


సమావేశానికి హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు

# ఓటు అడిగే హక్కు బీఆర్‌ఎస్‌కే ఉంది

- అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నాం..
- పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరించి ఓట్లు అడగాలి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- కార్యకర్తలే పార్టీకి బలం, బూత్‌స్థాయిలో పటిష్టంగా పనిచేయాలి
- రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ భూపాల్‌రెడ్డి

రామచంద్రాపురం, అక్టోబర్ 28: ప్రజలను ఓట్లు అడిగే హక్కు కేవలం బీఆర్‌ఎస్‌కే ఉన్నదని ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం ఆర్సీపురం డివిజన్‌లోని లక్ష్మీగార్డెన్స్‌లో భారతీనగర్, ఆర్సీపురం డివిజన్‌ల ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ భూపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోల్చితే అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో రాష్ట్రం నంబర్‌వన్ స్థానంలో నిలిచిందన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి కుటుంబానికి ఏదో ఒక రూపంలో సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. ప్రజల కోసం నిరంతరం ఆలోచించే సీఎం కేసీఆర్‌నే మూడోసారి గెలిపించి హ్యాట్రిక్ సీఎంగా చేయాలన్నారు. బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి బీఆర్‌ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తు చేయాలన్నారు. ప్రభుత్వ పరంగానే కాకుండా సొంతంగా కూడా నియోజకవర్గంలో ఎన్నో సేవ కార్యక్రమాలు చేశామన్నారు. మూప్పై రోజులు పార్టీ శ్రేణులు ఎమర్జెన్సీ తప్పా ఏ పనులు ఉన్నా పక్కనబెట్టి పార్టీ విజయానికి కృషి చేయాలని ఐదేండ్లు పార్టీ శ్రేణుల బాగు కోసం శ్రమిస్తానని అన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కే ప్రజలు పట్టం కట్టేలా బూత్‌స్థాయిలో కార్యకర్తలు పకడ్బందీగా పని చేయాలన్నారు.

అనంతరం ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాల ప్రజలను ఆకర్షితులను చేస్తుందన్నారు. పార్టీకి కార్యకర్తలే బలమని అందరూ కలిసికట్టుగా పని చేసి బీఆర్‌ఎస్‌ను అధికారంలోని తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పుష్పానగేశ్, సింధూఆదర్శ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సర్కిల్ అధ్యక్షుడు పరమేశ్, యూత్ అధ్యక్షుడు నర్సింహ, డివిజన్ అధ్యక్షుడు గోవింద్, గ్రంథాలయ డైరెక్టర్ కుమార్‌గౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు ఐలేశ్, సత్యనారాయణ, నాయకులు జమీల్, బేకుయాదయ్య, దేవేంద్రాచారి, జగన్నాథ్‌రెడ్డి, గఫర్, రమేశ్‌యాదవ్, అజీముద్దీన్, గిరి, కుత్బుద్దీన్, యాదగిరిరెడ్డి, రాజు, కృష్ణకాంత్, రాకేశ్, సోహైల్, క్రాంతి, చాంద్, రవి, రాణి, జ్యోతి పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గం

సదాశివపేట, అక్టోబర్ 28: పట్టణంలోని పీఎస్‌ఎంఎల్ కాలనీ అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బేగరి ప్రశాంత్, ఉపాధ్యక్షుడిగా మ్యాతరి ప్రకాశ్, సంయుక్త కార్యదర్శిగా సజ్జపురం పవన్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఆనంద్‌ను ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షుడు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## బీఆర్‌ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడిగా ఇక్బాల్ హుస్సేన్

సదాశివపేట, అక్టోబర్ 28 : బీఆర్‌ఎస్ సదాశివపేట పట్టణ ఉపాధ్యక్షుడిగా పాతకేరికి చెందిన ఇక్బాల్ హుస్సేన్ ఎన్నికయ్యారు. శనివారం రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో హుస్సేన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ అభ్యర్థి చింతాప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలుపించుకేనేందుకు సైనికుల్లా పని చేస్తామన్నారు. తన ఎన్నికకు సహకరించిన మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశంకు కృతజ్ఞతలు తెలిపారు.


మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్‌ను సన్మానించి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఇక్బాల్ హుస్సేన్

## బీఆర్‌ఎస్ ప్రచారానికి సన్నద్ధం

జిన్నారం, అక్టోబర్ 28: జిన్నారం మండలంలోని గ్రామాల్లో విస్తృత స్థాయిలో ఇంటింటి ప్రచారం నిర్వహించాలని జడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, రాష్ట్ర నాయకుడు వెంకటేశంగౌడ్ బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. శనివారం ఊట్ల గ్రామ శివారులోని ఎన్‌ఆర్‌ఎస్ ఫంక్షన్‌హాల్‌లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్‌ఎస్ మండలస్థాయి సమావేశం పార్టీ మండలాధ్యక్షుడు రాజేశ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి జడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు వెంకటేశంగౌడ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి విడతగా మండల వ్యాప్తంగా అన్నిగ్రామాల్లో ప్రచారం నిర్వహించాలని నిర్ణయించారు. ప్రచారంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలు, గ్రామాల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అందరూ పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్

## బీఆర్‌ఎస్‌కు మద్దతుగా చేరికలు

అందోల్, అక్టోబర్ 28 : రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి చేస్తున్న బీఆర్‌ఎస్ వెంటే మేమంతా అంటూ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ భజన మండలి నాయకుడు గురువీర్, మునిపల్లి మండలం తక్కడ్‌పల్లి గ్రామ మాజీ సర్పంచ్ చంద్రన్న, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గొల్ల మాణిక్యంతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, యువకులు ఎమ్మెల్యే క్రాంతికిరణ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్శితులై కాంగ్రెస్–బీజేపీల నుంచి పెద్ద ఎత్తున పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ రోజు రోజుకు ఖాళీ అవుతున్నదని రాష్ట్రానికి సీఎం కేసీఆర్, బీఆర్‌ఎస్ ప్రభుత్వ పథకాలే రక్ష అని ప్రజలు బలంగా నమ్ముతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు విజయ్‌కుమార్ ఉన్నారు.


ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న మునిపల్లి మండల నాయకులు

## మైనార్టీల సంక్షేమం బీఆర్‌ఎస్‌తోనే సాధ్యం

పటాన్‌చెరు, అక్టోబర్ 28 : మైనార్టీల సంక్షేమం బీఆర్‌ఎస్‌కే సాధ్యమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం పటాన్‌చెరు పట్టణంలో జమాత్ ఉల్ అన్సార్ కమిటీ సమావేశానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భారీ గజమాలతో మైనార్టీలు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమానికి, అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారన్నారు. నియోజకవర్గంలో అవసరం ఉన్న ప్రతి చోట ఈద్గాలు, దర్గాలు, మసీదుల నిర్మాణానికి అండగా నిలిచామన్నారు. సొంత నిధులతోను వాటిని నిర్మించి ఇచ్చామని గుర్తు చేశారు. ముస్లింల సంక్షేమం బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని గుర్తించాలన్నారు. తెలంగాణలో ముస్లింలు దేశంలోని ముస్లింలకు ఆదర్శంగా ఉన్నారన్నారు. అన్ని రాష్ట్రల ప్రజలు పటాన్‌చెరు నియోజకవర్గంలో ఉన్నారని వారిని అడిగితే తెలంగాణ రాష్ట్రం ఎంతగొప్పదో వివరిస్తారన్నారు. చెప్పుడు మాటలు నమ్మొద్దని సూచించారు. కాంగ్రెస్ మైనార్టీలను ఓటుబ్యాంకుగానే పరిగణించిందన్నారు. బీఆర్‌ఎస్ మాత్రమే మైనార్టీలకు గౌరవం ఇస్తున్నదన్నారు. రాబోయో ఎన్నికల్లో అన్సారీలందరూ ఎమ్మెల్యే సంపూర్ణ విజయానికి కృషి చేస్తామని హామీనిచ్చారు. వేదికపై ఎమ్మెల్యేను గెలిపిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుల మేరాజ్ ఖాన్, అన్సారీ కులపెద్దలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గడెం మహిపాల్‌రెడ్డి

## మృతుడి కుటుంబానికి పరిహారం

జిన్నారం, అక్టోబర్ 28: గడ్డపోతారం పారిశ్రామికవాడలోని మైలాన్ పరిశ్రమలో పని చేసే వావిలాల గ్రామానికి చెందిన నాయికోటి శ్రీనివాస్ అనే కార్మికుడు మూడు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఎంపీపీ రవీందర్‌గౌడ్ మైలాన్ పరిశ్రమ యాజమాన్యంతో మాట్లాడి మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి రూ. 7.50లక్షలు బాధిత కుటుంబానికి ఇచ్చేందుకు ఒప్పించారు. శనివారం వావిలాల గ్రామ వార్డు సభ్యులు సాయికుమార్, కరుణాకర్‌గౌడ్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి చెక్కు అందజేశారు. కార్యక్రమంలో సుధాకర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, చిరంజీవి పాల్గొన్నారు.


కార్మికుని కుటుంబానికి చెక్కు అందజేస్తున్న వావిలాల నాయకులు

## విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం

జిన్నారం, అక్టోబర్ 28 : మాదారం ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు కవిత సమావేశం నిర్వహించారు. పాఠ్యాంశాలు, చదువులో విద్యార్థుల నైపుణ్యం, పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలపై చర్చించారు. అనంతరం విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ దశరథ్, హెచ్‌ఎం అంజయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను రైతులకు తెలియజేయాలి

గుమ్మడిదల, అక్టోబర్ 28: పదేండ్ల కాలంలో రైతులకు సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై రైతాంగానికి తెలియజేసి చైతన్యం చేయాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి రైతు సంఘాల నాయకులకు, పీఏసీఎస్ డైరెక్టర్లకు సూచించారు. శనివారం పటాన్‌చెరు నియోజకవర్గంలోని జీఎంఆర్ ఫంక్షన్‌హాల్ నిర్వహించిన రైతుల సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి మాట్లాడారు. సీఎం కేసీఆర్ రైతులకు నిరంతర కరెంట్ అందిస్తున్నారని తెలిపారు. దేశంలో మొట్టమొదటిసారిగా రైతుబంధు, రైతుబీమా, సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు, విత్తనాలు అందించి ఆదుకుంటున్న వి షయాలను రైతాంగానికి తెలియజేసి బీఆర్‌ఎస్‌కు విజయం అందించాలని కోరారు. రాష్ట్రంలో ఈసారి కిషాన్ సర్కారు వస్తదన్నారు. అనంతరం గుమ్మడిదల పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్‌రెడ్డి, డైరెక్టర్లు తమ పంటపొలాల్లో పండించిన కూరగాయలను అందజేశారు.